వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 04 సెప్టెంబర్ 2024

### జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు

# వేగవంతం చేయాలి

- మంత్రి రాంప్రసాద్‌రెడ్డి




**చిన్నమండెం, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పేదలకు ఇళ్ల నిర్మాణాల కార్యక్రమాన్ని చేపడుతుందని, జిల్లాలో ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే 8561293086 అనే నెంబర్‌కు ఫోన్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి గృహ నిర్మాణాలకు సంబంధించిన ఫిర్యాదులపై ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. దీంతో హౌసింగ్ లబ్దిదారులకు ఎటువంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో కలెక్టరేట్‌లోని హౌసింగ్ టిడి కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హౌసింగ్ లబ్దిదారులు సిమెంట్, స్టీలు, ఇసుక తదితర మెటీరియల్‌కు సంబంధించిన సమస్యలపై వెంటనే కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అన్ని పని దినాలలో లబ్దిదారులు ఈ సెంటర్‌కు ఫోన్ చేయవచ్చునన్నారు.

**ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి**

ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం తూర్పుపల్లె గ్రామంలోని ఎంపియుపి పాఠశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందని, ఈ విషయాన్ని ఉపాధ్యాయులు గమనించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, పుస్తకాలు, యూనిఫామ్ అందించారా లేదా అనే విషయాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

## ప్రజాదర్బార్ ద్వారా అర్జీదారులకు సత్వర పరిష్కారం



**చిన్నమండెం, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :**
ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా అర్జీదారులకు సత్వర న్యాయం చేకూర్చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి తమ నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా ప్రజలు తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోక నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి అర్జీదారులు జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజా దర్బార్‌కు రావడం జరుగుతుందన్నారు. పలువురు అర్జీదారులు గత 10 సంవత్సరాల నుంచి భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని మంత్రికి విన్నవించడంతో వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి భూ సమస్యలు పరిష్కరించాలని వారికి సూచించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తీగలు కిందకి ఉండడం, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు వంటి వివిధ రకాల సమస్యలతో ప్రజలు తమ దగ్గరికి రావడం జరుగుతుందని, ఈ సమస్యలన్నీ అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు తెలియజేసి వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం చిన్నమండెం మండలం తూర్పుపల్లి గ్రామ నివాసి టిడిపి సీనియర్ నాయకులు యండపల్లి సుబ్బారెడ్డి అకస్మిక మృతి చెందడడంతో ఆయన భౌతిక కాయాన్ని మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. వెంకటసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాలలో విరివిగా పాల్గొనే వారని ఆయన మృతి చెందడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు.

## రోజుకు ఆర్టీసీకి రూ.6.50కోట్లు ఆదాయం

**కడపజోన్-4 ఆర్టీసీ ఎగ్జిగూటివ్ డైరెక్టర్ చెంగల్‌రెడ్డి**



**పీలేరు, సెప్టెంబరు 03 ప్రభాతవార్తః**
మంగళవారం స్థానిక పీలేరు డిపో పరిధిలోని ఆర్టీసీ బస్టాండు, పీలేరు, కలకడ ఆర్టీసీ బస్టాండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కడపజోన్-4 ఆర్టీసీ ఎగ్జిగూటివ్ డైరెక్టర్ చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ కడప జోన్ 4 పరిధిలో 6 జిల్లాలలో 52 ఆర్టీసీ డిపోలు ఉన్నాయి, అందులో రోజుకు 4415 బస్సు సర్వీసులు, 18వేల మంది ఉద్యోగులు పనిచేస్తూ 15. 67 లక్షల కిలోమీటర్లు తిరుగుతూ రోజుకు ఆదాయం రూ.6.50 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు పరిధిలోని స్టాల్స్, హోటల్‌ను, ఆర్టీసీ ప్రాంగణంలోని పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ కార్గో ఆఫీసు తనిఖీచేసి కార్గో ఆదాయం పెంచేందుకు కార్గో సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెరుగైన బస్సు సౌకర్యాలు కల్పిస్తాం, పీలేరు, కలకడ ఆర్టీసీ బస్టాండ్లలో నూతన మరుగుదొడ్లను ఏర్పాటుచేస్తాం, ఈ కార్యక్రమంలో డీఎం బండ్లకుమార్, బీఎస్ఎం బాబు నాయక్, ఏడీసీలు కె.ఎన్.రెడ్డి, తదితరులు ఉన్నారు.



### నీట్ పీజీ ఆల్ ఇండియా స్థాయిలో మెరిసిన రాయచోటి ఆణిముత్యం

**రాయచోటి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డా.చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె వేమిరెడ్డి సాయి చెందిన నీట్ పీజీ ఆల్ ఇండియా స్థాయిలో 735వ ర్యాంక్ సాధించి రాయచోటి ఆణిముత్యంలా మెరిసింది. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఆమె ర్యాంక్‌ను సాధించింది. డా.సాయి చందన పదో తరగతిలో రాష్ట్రంలో మొదటి స్థాయి ఫలితాలను సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచింది. అప్పట్లో ఆమెను శ్రీహరికోట ఇస్రో శాస్త్రవేత్తలు ఆమెను అభినందిస్తూ బెస్ట్ అవార్డు ఇవ్వడం జరిగింది. అలాగే నీట్ యూజీ ఫలితాలలో ఆల్ ఇండియా స్థాయిలో 127వ ర్యాంక్ రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంకును సాధించింది. బబెంగళూరులో సంజన్స్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసి అక్కడ ఉత్తమ ఫలితాలను సాధించింది. అనంతరం జరిగిన నీట్ పీజీ ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 735వ ర్యాంక్ సాధించింది. తన కుమార్తె దేశ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల సాయి చందన తల్లిదండ్రులు డా.చంద్రశేఖర్‌రెడ్డి, లతలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

### లక్కిరెడ్డిపల్లె అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తమ పిల్లలకు

# భద్రత లేదంటూ పిల్లల్తో స్వగ్రామాలకు తరలిపోతున్న తల్లిదండ్రులు...

**పరిస్థితి చక్కబడితే మా పిల్లలను ఇక్కడ ఉంచుతాం లేదంటే మా ఉర్లలోనే చదివించుకుంటామంటూ మూటముల్లా సర్దుకుని ఇంటికి పయనమైన విద్యార్థులు...**

**ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఫుటేజ్‌ని పరిశీలించిన సి.ఐ వెంకట కొండారెడ్డి**









**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
లక్కిరెడ్డిపల్లె అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం జరిగిన సంఘటన గురుకుల పాఠశాలలో ఉన్న విద్యార్థులు బయభ్రాంతులకు గురైయ్యారు. ఐదోవ తరగతి విద్యార్థిని పై జరిగిన లైంగిక వేధింపులు వసతి గృహంలో ఉన్న విద్యార్థులు జీర్ణించుకోలేక హస్టల్లో ఉండలేక తమ తల్లిదండ్రులకు తెలిపారు దీంతో విద్యార్థిని తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి పాఠశాలలో ఉండనీయమని మంగళవారం 470 మంది పిల్లలకు గాను దాదాపుగా 370 మంది పిల్లలను తమ తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకెళ్లారు దీంతో పాఠశాలలో తక్కువ సంఖ్యలో పిల్లలు ఉండడం జరిగిన సంఘటన గురించి విద్యార్థులను ఓదార్చేవారు. ఎవరు లేకపోవడంతో విద్యార్థినిలు ఒక్కోరే తమ సొంత ఊర్లకు అన్ని సర్దుకొని ఇళ్లకు వెల్లిపోయారు. ఈ విషయం పై విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడగా ఇలాంటి క్రూరమైన ప్రిన్సిపల్ ఉన్న పాఠశాలలలో మా పిల్లలను ఉండనీయమని పిల్లల తల్లిదండ్రులు వాపోయారు. అందరు పల్లెటూరు నుంచి చదువుకోవటానికి వచ్చిన పిల్లలని ఇలాంటి పిల్లలను ఇలా మానిసికంగా, లైంగికంగా, వేదించడం, మంచిదికాదన్నారు. ఇలాంటి ప్రిన్సిపల్ ఆమె భర్తను కఠినమైన శిక్ష విధించాలని కదిరికి చెందిన వెంకటరమణ, పోరుమామిళ్లకు చెందిన యశోదలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైన గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్థినిలు తమ సొంత ఊర్లకు తరలిపోతున్నారు. ఉపాధ్యాయులు మాత్రమే పాఠశాలలో ఉన్నారు అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు విచారణ అధికారి డిఎస్పి సుధాకర్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లె పాఠశాలలోని ఉపాధ్యాయులను, సిబ్బందిని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వెంకట కొండారెడ్డి మాట్లాడుతూ కేసులోని పాఠశాలలోని సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తామని అలాగే పాఠశాల సిబ్బందిని ఉపాధ్యాయులను విచారణ చేస్తున్నామన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎస్సై రవీంద్ర గాలివీడు ఎస్సై రామకృష్ణ రామాపురం ఎస్సై సుధాకర్ రెడ్డిలు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## జగన్‌మోహన్ రెడ్డివి పరిపక్వత లేని విమర్శలు




**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
మాజీ ముఖ్యమంత్రి జగన్ మాటలు అతని అపరికత్వతకు నిదర్శణం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ వరదల నేపథ్యంలో శ్రీ శైలం జలాశయం నుండి నీరు వదలకుండా ఉంటే విజయవాడకు వరద వచ్చేది కాదని జగన్ మాట్లాడటం సరికాదన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు తెలియకపోవడం బాధాకరం అన్నారు. విజయవాడలో వరద పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం, టిడిపి శ్రేణులు నిరంతరం పర్యవేక్షిస్తూ సహాయ, పునరావాసా చర్యలు చేపడుతుంటే జగన్ మాత్రం కొంతమందితో సహాయ, పునరావాసా చర్యలు అందడం లేదని మాట్లాడించడం సరికాదన్నారు. 11,49,000క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజి నుండి వదులుతున్నారని గుర్తించాలన్నారు. గత 5సంవత్సరాల జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడటంతో పాటు 20సంవత్సరాలు తిరోగమించిందన్నారు. ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, మాజీ టీడీపీ పట్టణాధ్యక్షులు ఘంట సాల వెంకటేశ్వర్లు, టౌన్ బ్యాంక్ చైర్మెన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బాబుల్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో వైసీపీకి భారీ షాక్

**- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన వైసీపీ ఎంపీటీసీలు**

**కలికిరి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



కలికిరి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. గతంలో ఎంపీటీసీ ఎన్నికల సమయంలో తెదేపా ఎంపీటీసీ ఎన్నికలకు దూరంగా ఉండడంతో వైసీపీ ఎంపీటీసీల ఎన్నికయ్యారు. దీంతో కలికిరి మండలంలో వైఎస్ఆర్ సీపీ దక్కించుకుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఎన్నడూ లేని విధంగా 25వేల మెజార్టీతో తెదేపా ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతేకాకుండా రాష్ట్రం మొత్తం తెదేపా అధికారంలోకి వచ్చింది. దీంతో కలికిరి మండలంలోని వైసీపీ ఎంపీటీసీలు మంగళవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ కలికిరి మండలం అభివృద్ధి ఎమ్మెల్యేతో సాధ్యమవుతుందని మండల అభివృద్ధికి ఆయన అడుగుజాడల్లో నడుస్తామన్నారు. అత్యధిక సంఖ్యలో ఉన్న ఎంపీటీసీలు ఎమ్మెల్యేని కలవడంతో మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలినట్లయింది. ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఎంపీటీసీలు బోగేష్, రమణ ప్రదీప్‌రెడ్డి, రజిత, సాహీరా, భారతి తదితరులు ఉన్నారు. ఎంపీటీసీలు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసి మండల అభివృద్ధికి మద్దతు ప్రకటించేలా కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌రెడ్డి తనయుడు రెడ్డివారి యోగేష్‌రెడ్డి చురుకైన పాత్ర వహించారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్ మేళా

**రాయచోటి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**




ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో 5 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నాయి. 150 మంది యువతీ యువకులు పాల్గొనగా 42 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా పరిశ్రమల అధికారి సూరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ నియామక పత్రాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఏపీఎస్‌డీసీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటేష్, మొహమ్మద్ ఆరీఫ్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గణేష్, సిడాప్, ట్రైనర్ పెంచలయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

**సంబేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తతీసుకోవాలని రాష్ట్ర రవాణా యువజనుల క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం ఆదేశించారు. సంబేపల్లి మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించారని స్వయంగా సహచర మంత్రికి జిల్లా కలెక్టరుకు తెలియజేసినట్లు తెలిపారు. తాను ఆర్‌డీఓతో కలిసి సంబేపల్లి మండంలో గంగా హోటల్ సమీపంలో ఉన్న భూమిని గుట్టపల్లె గుడిబండ రోడ్డు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని తానే పరిశీలించి ఆదేశించినా ఫలితం లేదన్నారు. వెంటనే ఆ భూమిలో బోర్డు ఏర్పాటు చేసి ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని తనకు పంపాలని తహసీల్దారుకు తెలిపారు. వెంటనే ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకొని బోర్డులు ఏర్పాటు చేయాలని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాను ఆక్రమించినా కూడా అధికారులు చర్యలు తతీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డి, భాస్కర్‌రెడ్డి, భయ్యారెడ్డి, ఖాదర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

**సంబేపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



విద్యార్థినిలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దేవపట్లలోని బాలయోగి బాలికల గురుకుల కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలను కన్నబిడ్డల్లా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనం వడ్డించాలన్నారు. లక్కిరెడ్డిపల్లె గురుకుల పాఠశాలల లాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఇందుకు బాధ్యులైన ప్రిన్సిపల్ సంబంధిత సిబ్బందిని ససెనపండ్ చేస్తూ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డార్మెటరీ నిర్మాణంలో జాప్యం జరగడంతో పాత కాంట్రాక్ట్‌కు ఇవ్వాల్సిన బిల్లులు ఇచ్చి కొత్త కాంట్రాక్టరుకు పనులు అప్పగించేలా చూస్తామన్నారు. వంట శాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూపై వంట ఏజెన్సీతో వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్నా ఎనిర్భయంగా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శశికళ, మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, గాజుల ఖాదర్‌బాషా, విష్ణువర్ధన్‌రెడ్డి, భయ్యారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కుంచపురెడ్డయ్య, ఖాదర్ హుసేన్, ఆలంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలం

**చిట్వేలి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



పౌష్టికాహార అలవాట్ల వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని చిట్వేలి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరి అన్నారు. మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహార ప్రదర్శనతో పాటు అవగాహన నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ కిశోర బాలికలకు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తాజా కూరగాయలు, ఆకు కూరలు, గుడ్లు, పాలు, తృణ ధాన్యాలు, అధిక మాంసకృత్తులు, ప్రొటీన్లు కలిగిన ఆహారాన్ని ప్రతి రోజు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంతో పాటు శరీర ఎదుగుదలకు ఇది దోహదపడతాయన్నారు. జంక్ ఫుడ్ అలవాట్లతో పలు ఆరోగ్య సమస్యలు కలుగుతాయన్నారు. సరైన నిద్ర, సమతుల్య ఆహారం, కొద్దిపాటి వ్యాయామంతో పలు వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. బాల్య వివాహాల నుంచి తమను తాము రక్షించుకుంటూ నిర్దిష్ట లక్ష్యంతో ముందుకెళ్లాలని బాలికలకు సీడీపీవో సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ సీడీపీవో సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హేమలత, గ్రేడ్-1 సూపర్‌వైజర్లు వసుంధరమ్మ, సురేఖారాణి, అంగన్‌వాడీ వర్కర్లు, కేజీబీవీ అధ్యాపక సిబ్బంది, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవవీరభద్రునికి ప్రత్యేక పూజలు

**చిట్వేలి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



శ్రీవీరభద్ర స్వామి ఉత్సవ జయంతి సందర్భంగా చిట్వేలి గ్రామం పాత చిట్వేలిలో వెలసిన శ్రీభద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, మంత్రపుష్పం తదితర విశేష పూజలను, అర్చకులు మృత్యుంజయ పూజ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## కలికిరి జేఎన్‌టీయూలో ముమ్మరంగా ర్యాగింగ్ మృతుని కేసు దర్యాప్తు

**కలికిరి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

కలికిరి జేఎన్‌టీయూలో మంగళవారం మైదుకూరు పోలీసులు ర్యాగింగ్‌తో మృతి చెందిన మృతుడు ప్రవీన్‌కుమార్ సంబంధించిన కేసును ముమ్మరం చేశారు. కలికిరి జేఎన్‌టీయూలో చదువుతున్న విద్యార్థి ప్రవీణ్‌కుమార్ సీనియర్ల ర్యాగింగ్‌కు తట్టుకోలేక మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుని కుటుంబ సభ్యులు మైదుకూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా మంగళవారం మైదుకూరు పోలీసులు జేఎన్‌టీయూకు చేరుకొని సీనియర్ విద్యార్థులను విచారించారు. ఏది ఏమైనప్పటికీ కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా రాబోయే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకునేలలా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించడంతో ఈ కేసు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. విచారణలో కలికిరి జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదినారాయణరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

**రాయచోటి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**




పూర్వపు ఆర్‌జేడీ రాఘవరెడ్డి అవినీతి అక్రమాలపై విచారణ జరుగుతున్న సందర్భంలో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా విధులకు దుమ్మా కొట్టి మరొక ఉపాధ్యాయునిపై దాడి చేసిన ఘటనలో ఎఫ్ఐఆర్ నమోదైన ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయుడుపై చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. జులై 19వ తేదీ ఎఫ్ఐఆర్ నమోదైతే విధులకు దుమ్మాకొట్టి ఎఫ్ఐఆర్ నమోదైన ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణరెడ్డిని ఇంత వరకు సస్పెండ్ చేయకపోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా సస్పెండ్ చేయకపోతే విద్యాశాఖామంత్రి మరియు విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## వరి పంటను పరిశీలించిన వ్యవసాయాధికారి జీపీ ఓబులేసు

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



మండలంలోని నందిమండలం గ్రామంలో రైతులు సాగుచేసిన వరి పంట పొలాలను మంగళవారం పెండ్లిమర్రి వ్యవసాయాధికారి జి.పి. ఓబులేసు పరిశీలించారు. వరి పంటకు కాండం తొలిచే పురుగు ఆశించిందని దాన్ని నివారించేందుకు ప్రొపినోఫాస్ ఒక లీటరుకు 2 ఎంఎల్ మరియు 19:19ం19 ఒక లీటరు నీటికి 10 గ్రాములు కలిపి పిచికారి చేయడం వలన కాండం తొలిచే పురుగును నివారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు గణేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



జరగనున్న వినాయక చవితి పండగను ఎటువంటి అల్లర్లు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన పెండ్లిమర్రిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయకుని మండపాల వద్ద డీజేలు, డ్యాన్స్ ప్రోగ్రాంలు, పరిమితికి మించి శబ్ధ కాలుష్యం చేసే కార్యక్రమాలు, అసాంఘిక కార్యక్రమాలు చేయడం వంటివి ఉపేక్షించమన్నారు. కేవలం పూజా కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు మాత్రమే మైకు అనుమతి ఉంటుందని అలా కాకుండా మద్యం సేవించి వినాయక మండపాల వద్ద గొడవలు చేయడం అవసరమైన కార్యక్రమాలు చేపట్టడం వంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండపాల వద్ద ప్రభుత్వం సూచించిన షరతుల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కృష్ణంగారిపల్లెలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

**తొండూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**

తొండూరు మండలంలోని కృష్ణంగారిపల్లెలో మంగళవారం ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. ఈ విషయం తెలియడంతో పులివెందుల రూరల్ సీఐ వెంకట రమణ, తొండూరు ఎస్సై పెద్ద ఓబన్నలు సంఘటనా స్థలానికి చేరుకుని ఘర్షణకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్‌భాస్కర్‌రెడ్డిల మధ్య రస్తా కోసం గొడవపడడంతో ఇరువర్గాల వారికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలుసుకుని కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## వేముల కళాశాలల వద్ద బస్సుషెల్టర్ నిర్మించాలి

**వేంపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**



వేములలోని ప్రభుత్వ ఐటీఐ, జూనియర్ కళాశాలల వద్ద బస్సు షెల్టర్ నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ కళాశాలకు పులివెందుల, వేంపల్లె, తాళ్లపల్లె, కొత్తపల్లె, వేల్పుల, తదితర గ్రామాల నుండి సుమారు 250 మంది విద్యార్థులు చదువుకునేందుకు వస్తున్నారు. అయితే వీరు తిరిగి ఇళ్లకు వెళే ఒదుకు బస్సుల కోసం వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పుస్తకాలతో పాటు విద్యార్థులు కూడా తడిసి ముద్దవుతున్నారు. బస్సులు వచ్చేంతవరకు వర్షంలోనే తడుస్తూ నిల్చుంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ జూనియర్, ఐటీఐ కళాశాలలకు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు షెల్టర్ నిర్మించాలని, అలాగే ఇక్కడ ప్రతి బస్సు ఆగేలా ఆర్టీసీ అధికారులతో మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోషకాహారంతో రక్తహీనత దూరం

**వేంపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**



మహిళలు, బాలింతలు, గర్భిణులు పోషకాహారం తీసుకోవడం వలన రక్తహీనత దూరం అవుతుందని వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు సెక్టార్ సూపర్‌వైజరు నాగరత్న పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ముతుకూరు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం మాసోత్సవాలను ఆమె ప్రారంభించారు. పౌష్టికాహార అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 1 నుండి 30వ తేదీ వరకు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐరన్ సాంద్రత ఎక్కువ కలిగిన ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, బెల్లం, ఖర్జూరం, తదితర పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. ఐరన్, ఫోలిక్‌యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ సిరప్‌లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు నిరోశ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ముద్దనూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలం యామవరం గ్రామం వద్ద మంగళవారం బైక్, స్కూటి ఢీ కొన్న ఘటనలో శ్రీనివాసులు రెడ్డి మృతి చెందినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. వివరాల మేరకు చింతకుట గ్రామానికి చెందిన 50సంవత్సరాల శ్రీనివాసులు రెడ్డి మరియు ఆయన తమ్ముడు రామాంజులు రెడ్డిలు పని నిమిత్తం ముద్దనూరుకు వచ్చి పని ముగించుకొని తిరిగి వెళ్తుండగా యామవరం గ్రామంలో నుండి కిరణ్‌కుమార్ రెడ్డి అతివేగంగా, అజాగ్రతగా వచ్చి ఢీ కొనడంతో ప్రమాదం జరిగి శ్రీనివాస్ రెడ్డి తలకు బలమైన గామమై మృతి చెందినట్లు తెలిపారు. స్థానికులు వెంటనే ప్రైవేటు వాహణంలో ముద్దనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ప్రభుత్వం భరోసా

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



నిరుద్యోగ యువతకు కొప్పర్తి పరిశ్రమ భరోసాగా ఉందని సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నారని టటీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ అన్నారు. మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కొప్పర్తి పారిశ్రామిక వాడను సందర్శించారు. కడప జిల్లాలో యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. 2,536 ఎకరాలలో రూ.2.137 కోట్లతో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్‌సింహా, ఫరీద్, కేశవ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూరు కరాటే చాంపియన్‌షిప్‌లో విజయఘంకం మోగించిన నారాయణ స్కూలు ఫకీర్‌పల్లి విద్యార్థులు



**కడప, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

ఈ నెల 1వతేదిన బెంగుళూరులో 14వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్సిప్ 2024 నిర్వహించారు. ఈ పోటీలలో ఫకీర్‌పల్లి నారాయణ స్కూలు విద్యార్థులు 14 మంది పాల్గొని 8 గోల్డ్‌మెడల్, 8 సిల్వర్ మెడల్లు, 5 బ్రాంజ్ మెడల్‌లు మరియు ట్రోపీలు గెలుచుకున్నారు. మెడల్ సాధంచిన విద్యార్థులను మరియు కరాటే శిక్షన ఇచ్చిన కోచ్ విజయ్‌ను నారాయణ స్కూలు ఏజిఎం చెన్నకేశవరాజు మరియు ప్రిన్సిపల్ రవికుమార్, ఏఓ విజయ్‌కుమార్‌లు, అకాడమిక్ డిన్ కృష్ణ, ప్రైమరీ ఇంచార్జి మల్లేశ్వరి, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి మనిషా, కోఆర్డినేటర్ వినోద్, జెరూస మరియు స్వాతి అభినందించారు.

## బీజేపి సభ్యత్వ నమోదుపై సమావేశం

**దువ్వూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన దువ్వూరులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత్వ నమోదుపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆరవేటి హరికృష్ణలు మాట్లాడుతూ బీజేపి ఒక విలక్షణమైన రాజకీయ పార్టీ అని, దేశం కోసం ధర్మ కోసం పనిచేస్తూ ప్రపంచంలో మనదేశాన్ని మంచి స్థానంలో ఉంచిన ఘనత ప్రధాని నరేంద్ర మోడిదే అన్నారు. మూడవ సారి అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా దువ్వూరు మండలంలో సభ్యత్వ నమోదును ఎక్కువగా చేయాలని ప్రతి కార్యకర్త జాతీయ అధ్యక్షులుగా ఎన్నికయ్యే అవకాశం ఒక భారతీయ జనతా పార్టీలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు పల్లె సుబ్బారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, రామమునిరెడ్డి, రంగనాథ్, రమేష్ పాల్గొన్నారు.

## నేత్రదానంపై అవగాహణ

**దువ్వూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం నేత్ర దాన పక్ష ఉత్సవాల సంధబ్బంగా జిల్లా అంధత్వ నివారణ కమిటి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దువ్వూరు సర్కిల్ వద్ద సమావేశం ఏర్పాటుచేసి నేత్రదానం గురించి అవగాహణ కల్పించారు. ఈ సంధబ్బంగా కంటి వైద్య అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి 5సెకన్లకు ఒకరికి అంధత్వం వస్తుందని అన్నారు. దేశంలో 2లక్షల 70వేల మందికి నేత్రదానం అవసరం ఉన్నచో కేవలం 50వేలు మంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు తమ మరణం అనంతరం మట్టిలో గాలిలో కలిసిపోయే నల్లగుడ్ల పొరలను మాత్రమే దానం చేసినట్లు అయితే అంధత్వంతో బాధపడే వారికి చూపును ఇచ్చినవారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సునీత, డాక్టర్ సురేష్ బాబు, తేజ, విజయకుమారి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరు నేత్రదానం చేస్తే ఇద్దరికి చూపు ప్రసాదించిన వారవుతారు

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



ఒక్కరు నేత్రదానం చేస్తే ఇద్దరికి చూపు ప్రసాదించిన వారవుతారని మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు సూచించారు. మంగళవారం నేత్రదానం పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నేత్ర వైద్య అధికారి కేజే రఘురామ్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆనంద్ బాబు అధ్యక్షతన అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్ ఆనంద్ బాబు మాట్లాడుతూ నేత్రదానం చేయడం వలన ఇద్దరు పూర్తి అందులను చూపును ఇచ్చి వారి అంధకారం తొలగించడం ఈ జన్మలో మనం చేసుకున్న పుణ్యం, కాబట్టి ప్రతి మనిషి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. సుమారు దేశంలో 12లక్షల అంధులు, మరియు ప్రతి సంవత్సరం 50వేల మంది పెరుగుతున్నారంటే అంధత్వం ఏ స్థాయిలో ఉందో ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెట్ రమణమ్మ, డాక్టర్ హిమబిందు, హెడ్ నర్సులే, స్టాఫ్ నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో భస్మార్చన

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



స్థానిక అగస్త్యేశ్వరాలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన, భస్మహారతి, అమ్మవారికి కుంకుమార్చనలు ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జిల్లాలో 184 చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నుంచి విధి విధానాలు వచ్చిన నేపథ్యంలో అక్టోబరు 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై డిసెంబరు 6 నాటికి ముగుస్తుందన్నారు. డిసెంబరు 7 నుంచి కొత్తగా అధ్యక్షులు బాధ్యతలు చేపడతారన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జిల్లా నీటి యాజమాన్యం సంస్థ సమావేశ మందిరంలో చేనేత ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ నాగరాజరావు మాట్లాడుతూ సంఘాలకు సంబంధించిన బైలా కాపీలు, మినిట్స్ బుక్, క్యాష్‌బుక్, సభ్యుల జాబితా 2 రకాల సీల్లు చేనేత జైలి శాఖ కార్యాలయంలో అందించాలన్నారు. సంఘ కార్యకలాపాల్లో రెగ్యులర్‌గా పాల్గొనని వారికి ఓటు హక్కు ఉండదన్నారు. సొసైటీకి, బ్యాంక్‌కు సంబంధించిన డబ్బులు సకాలంలో చెల్లించిన వారికి కూడా ఓటు హక్కు ఉండదన్నారు. జిల్లాలో చేనేత కార్మికుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని చేనేతల అభివృద్ధికి జిల్లా కలెక్టరు శివశంకర్ చేస్తున్న కృషి చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. ఈ సమావేశంలో డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ మహ్మద్ మొిదీన్, కృష్ణ, నారాయణమ్మ, ఏడీఓలు శేషగిరిరావు, రవిప్రకాష్‌రెడ్డి, వనిత, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామంలో తాడిపత్రి నియోజకవర్గం యాడికి చెందిన చిన్న రాముడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి కల్లూరు గ్రామానికి ఎందుకు వచ్చారో అక్కడ ఉన్న గ్రామస్థుడు కానీ మరో వ్యక్తి ఎవరున్నారన్న విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## మత సామరస్యానికి ప్రతీక కడప జిల్లా

- భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండగను జరుపుకోవాలి
- ఎస్పీ ఆదేశాల మేరకు గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం



**కడప క్రైం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**

మతసామరస్యానికి ప్రతీక అయిన కడప జిల్లాలో వినాయక చవితి పండగను ఎటువంటి ఘటనలకు తావు లేకుండా జరుపుకోవాలని పోలీసు అధికారులకు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినాయక చవితి పండగ నేపథ్యంలో పీస్ కమిటీ ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకు శాంతిభద్రతలకు మత సామరస్యానికి ఇబ్బంది కలగకుండా వినాయక ఉత్సవాలు, నిర్వహించాలన్నారు. ప్రాంతాల, వీధుల వారీగా ఏర్పాటు చేస్తున్న ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ముందస్తుగా సంబంధిత అధికారుల అనుమతులు పొందాలన్నారు. పోలీసుల నియమ నిబంధనల మేరకు విగ్రహాలు నియమించుకొని ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ట సమయంలో గణేష్ ఉత్సవాలలో పోలీసు అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీల నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అలసట లేకుండా

# పని చేయాలంటే !



**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరి కుండదు.. ఒత్తిడి, అలసట.. ఈ విధంగా అలసట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?**

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందిం చేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.

**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తడ్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.

**సోయాబీన్స్..** సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్



ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

- ✦. అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.
- ✦ చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.
- ✦ ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మదుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి.

## సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డిని సత్కరించిన పలువురు




**బద్వేలు అర్బన్ , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :**

సీమాంక్ ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మాచనూరు సుబ్బారెడ్డిని సోమవారం నందిని మెడికల్ స్టోర్ యజమాని పత్తి నరసింహ, బెల్లం రమణారెడ్డి, కొంకులవెంకటరమణ, నాయుడు, సుబ్బయ్య, సుబ్రమణ్యం తో పాటు పలువురు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలుతెలిపారు. ఈ సందర్భంగా పత్తి నరసింహ, బెల్లం రమణారెడ్డిలు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో సుబ్బారెడ్డి హాస్పిటల్ ద్వారా డాక్టర్ సుబ్బారెడ్డి బద్వేలు ప్రాంతంలో వెనుకబడిన నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజూ ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించడమే కాకుండా నిరుపేదలకు అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టి అవసరమైన మందులనుకూడా వారి సహకారంతో ఇవ్వడం సంతోషకరమన్నారు. డాక్టర్ సుబ్బారెడ్డి రాబోయే రోజులలో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

## పనిచేయని అధికారులపై చర్యలు తప్పవు : ఎమ్మెల్యే

మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



ప్రజాసమస్యల పట్ల పనిచేయని మున్సిపల్ అధికారులపై చర్యలు తప్పవంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పిఅండిటి కాలనీ, కురవంక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆ ప్రాంత ప్రజలు పారిశుద్యం, నీటి సమస్య, వర్షపునీరు నిల్వపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలన్నారు. మూడురోజులకు ఒక్కసారి పట్టణంలో నీటిసరఫరా చేయకపోతే పిట్టర్ నుంచి ఏఈ వరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారిశుద్యం లోపిస్తే కూడా సంబంధిత వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. కాలువలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని పరిశీలించి తొలగించాలన్నారు. వర్షాకాలంలో పారిశుద్య నిర్వహణకు రోజువారి చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్ గాంధీ, ఆర్‌ఓ నాగేశ్వర్‌రావు, టిపిఎస్ జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు రంగస్వామినాయుడు, జేసిబి వేణు, రైస్‌మిల్ శశి, మున్సిపల్ ఏఈలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు ఆదిత్య విద్యార్థులు ఎంపిక

మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు బెంగుళూరుకు చెందిన టాప్ అకాడమి వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. వీటిలో పదిమంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఏడాదికి రూ.3నుంచి 4లక్షల ప్యాకేజి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, ప్లేస్‌మెంటు అధికారి మనోజ్‌కుమార్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

## రేషన్‌బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయండి

మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



చౌకదుకాణాల నుంచి వాహనాల ద్వారాపేదలకు పంపిణీ చేసే రేషన్‌బియ్యం సక్రమంగా పంపిణీ అయ్యేలా చూడాలని సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 36, 37 చౌకదకాణాలను సబ్‌కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్‌బియ్యం బస్తాల తూకాన్ని పరిశీలించారు. బియ్యంతో పాటు ప్రజలకు పంపిణీ చేస్తున్న ఇతర నిత్యవసర వస్తువులు పరిశీలించారు. సకాలంలో ప్రజలకు రేషన్ ఇవ్వకుంటే చౌకదుకాణ నిర్వాహకులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ డిటి రెడ్డప్ప, చౌకదుకాణదారులు పాల్గొన్నారు. తొలుత సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఇంటింటా సర్వే కార్యక్రమంకు సంబంధిచి బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఖాజాబీ పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం విధిగా చేపట్టాలి : ఎండిఓ

మదనపల్లె, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



పాఠశాలల నందు మొక్కల పెంపకాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు విధిగా చేపట్టాలని ఎండిఓ భానుప్రసాద్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ బాలికల పాఠశాల నందు స్వచ్ఛత కా పహాడ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు పరిశుభ్రత గురించి ఎండిఓన అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణం గురించి విద్యార్థులకు వివరించారు. మొక్కలు విరివిగా పెంచితే కాలుష్య నియంత్రణను నివారించవచ్చునన్నారు. అనంతరం విద్యార్థులకు వడ్డిస్తున్న మద్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వారి అభిప్రాయాన్ని తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఎంఆర్‌సిలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం

### ఒకరికి తీవ్రగాయాలు, మరొకరు మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



బి.కొత్తకోట మండలంలో మంగళవారం వేకువజామున రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చేనేత కార్మికులు తీవ్రంగా గాయపడగా ఒకరు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. మరొకరి పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన మృతుని కుటుంబసభ్యులు కథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణంలోని రింగురోడ్డులో కాపురం ఉన్న చేనేత కార్మికులు నాగరాజురెడ్డి(43) అతని స్నేహితుడు సురేంద్ర(43)ఇద్దరు కలసి బి.కొత్తకోటలోని పనినిమిత్తం వెళ్ళి పనిముగించుకొని బైక్‌లో వస్తుండగా మార్గమద్యంలోని కోటావూరు పంచాయితీ కాండ్లమడుగు క్రాస్ వద్ద ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో సురేంద్ర అక్కడిక్కడే దుర్మరణం చెందగా మరొక నాగరాజు పరిస్థితి విషమించడంతో సమాచారం అందుకొన్న పోలీసులు క్షతగాత్రున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన వైద్యం అందించి మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలించారు. మృతునికి కుటుంబసభ్యులు రోదనలు మిన్నంటాయి. దీంతో బి.కొత్తకోట సిఐ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వరద బాధితులకు వైద్య కిట్లు పంపిణీ

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



విజయవాడ వరద బాధితులకు రెండువేల రకాల అత్యవసర మెడికల్ కిట్లును పంపినట్లు మదనపల్లె డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కేశవరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏపి వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు రిటైల్ అండ్ హోల్‌సేల్ మెడికల్ షాపుల నిర్వాహకులతో మాట్లాడి అన్ని రకాల అత్యవసర మందులను సేకరించడం జరిగిందన్నారు. రెండువేల రకాల మందులు ప్యాక్ చేయించి ప్రత్యేక వ్యాన్‌లో మందులను విజయవాడకు పంపినట్లు తెలిపారు.

## ఆశా వర్కర్లకు జీతాలు పెంచాలని వినతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



ఆశా వర్కర్లకు జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ మంగళవారం బొమ్మనచెర్వు పిహెచ్‌సిలోని మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం అందజేశారు. ఆశా యూనియన్ అధ్యక్షులు పోశమ్మ, ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మిలు మాట్లాడుతూ ఆశావర్కర్ల వేతనాలు పెంచాలని 2024లో ప్రభుత్వం జరిపిన చర్చల్లో ఒప్పందం కుదిరిందని గుర్తు చేశారు. ఆశా వర్కర్ల సమస్యలపై కుటుంబ సంక్షేమ శాఖ స్పందించాలని కోరారు.

## మదనపల్లె ఆసుపత్రి వద్ద ధర్నా

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏడాదిన్నరగా జీతాలు లేకుండా వెట్టిచాకిరి చేస్తున్నట్లు తెలిపారు. పెండింగ్‌లోని జీతాలు అడిగితే వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. 18ఏళ్ళుగా జీడిఏ, ఓటి అసిస్టెంట్లు, ఆఫీస్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న 26మందికి ప్రభుత్వం నుంచి జీతాలు అందలేదన్నారు. దీంతో బాధితులు ఆసుపత్రి ఎదుట సిపిఐ నాయకులు మద్దతుతో ధర్నా చేపట్టారు.

## దళిత సమస్యలు పరిష్కరించండి

పీలేరు, సెప్టెంబరు 03 ప్రభాతవార్తః



పీలేరులో దళితుల సమస్యలు పరిష్కరించాలని ఇటీవల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన భీమేశ్వరరావు ను ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాల్లో దళిత భూసమస్యలు, ఇండ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని గ్రామాల్లో స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని అరాకొర మౌళిక వసతులతో ప్రజలు అనారోగ్యం అవుతున్నారని తహశీల్దారు దష్టికి తీసుకెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందిస్తూ అర్హత ఉండి నిజంగా లబ్ది పొందని లబ్దిదారులకు కానీ, భూసమస్యలు ఉన్నవారు భూములకు సంబంధించి తగిన రికార్డులు ఆధారాలు తమ దష్టికి తీసుకువస్తే తమ సిబ్బందితో పరిశీలించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన కుటుంబాలు ప్రభుత్వ వసతిగహాలు నోచుకోని వారు ఉంటే ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం వారిని అర్హుల జాబితాలో చేర్చి తగు న్యాయం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మార్పీయస్ నాయకులు తహశీల్దారు భీమేశ్వరరావుకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ సీనియర్ నాయకులు బండ్లవంక పీవి.రమణ, రమణ, ఎమ్మార్పీయస్ అద్యక్షులు చరణ్‌కుమార్, నరసింహులు, వీహెచ్‌సీ నాయకులు భాస్కర, ఎమ్మార్పీయస్ యువ నాయకులు రెడ్డికుమార్, రమణ, రాజేష్, వంశి, అన్నవరం గంగులయ్య, విద్యార్థి నాయకులు సాయి, రాజశేఖర్, నాయకులు రామ్ లక్ష్మణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామసభలే కీలకం

పీలేరు, సెప్టెంబరు 03 ప్రభాతవార్తః



నియోజకవర్గ పరిధిలో జరగనున్న గ్రామ సభల్లో ప్రజలు, రైతులు భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు కీలకమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన క్యాదర్శి, ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో కూటమి శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు కబ్జాలు జరిగిన ఫలితంగా ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వారి సమస్యలను తమ దష్టికి తీసుకువచ్చారన్నారు. భూమి ఒకరిపేరుతో, వన్‌బీ మరొకరి పేరుతో ఉన్నవారు ఇల్ల స్థలాలకు సంబంధించి సమస్యలు పరిష్కరించుకోవటానికి గ్రామసభల్లో అర్జీలు ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసమో, ఇళ్ల స్థలాల కోసమో అధికారులకు కానీ, నాయకులకు కానీ ఒక్కరూపాయ కూడా చెల్లించాల్సిన పనిలేదన్నారు. గత ప్రభుత్వంలో పీలేరులో అనర్హులైన స్థానికేతరులకు ఇంటి పట్టాలిచ్చి, ఒక్క పట్టాకు రూ.5లక్షలు తీసుకున్న సంఘటనలు ఉన్నాయని, అలాంటి కార్యకలాపాలు , చెడ్డపేరు మనకు వద్దన్నారు. ప్రజలు ఓటు వేయకపోయినా కొందరు వార్డు సభ్యులు, సర్పంచిలు అయ్యారని, ఓటమి భయంతో ప్రత్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించి అధికార బలంతో ప్రజా ప్రతినిధులైయ్యారని తెలిపారు. దీంతో సార్వత్రిక ఎన్నికల్లో సరైన పద్దతిలో ప్రజలు సమాధానం ఇచ్చారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటరు పీలేరు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనీ,వినీ ఎరుగని రీతిలో కూటమి అభ్యర్థులకు తనకు తిరుగులేని మెజారిటీతో తీర్పునిచ్చారని మీసహకారం మరువలేనిదని కొనియాడారు. మీ ఆశలు నెరవేర్చే సమయం ఆసన్నమైందని ప్రభుత్వ పరంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కొంతమంది ఆయనకు అర్జీల రూపంలో సమస్యలు విన్నవించుకున్నారు. ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారమార్గం చూపారు. పీలేరు మండలం త్వరలో మున్సిపాలిటీ కానుందని శాసన సభ్యులు కిషోర్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రానున్న పంచాయతీనో, మున్సిపాలిటీనో ఎన్నికలు జరగనున్నాయని అందరూ సమిష్టిగా కషిచేసి ఎన్నికల్లో గెలుపొంది మనగౌరవాన్ని కాపాడుకోవాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.

### పీలేరులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలిః

ప్రపంచం గర్వించదగ్గ మహానటుడు, మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు పీలేరులో తగిన స్థలం కేటాయించాలని తారక రామారావు విజ్ఞాన కళాక్షేత్రం, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎన్టీఆర్ నఫీస్ కోరారు. మంగళవారం ఆయన స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో తెదేపా, బీజేపీ,జనసేన శ్రేణులు నాయకులు, మాజీ ఉప సర్పంచి మహమ్మద్‌పీర్, ఫర్హాత్, ఇర్సాద్ కార్యకర్తలు మహిళలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

## మరణించిన స్నేహితుల కుటుంబాలకు అండగా ఉంటాం

పీలేరు, సెప్టెంబరు 03 ప్రభాతవార్తః



నియోజకవర్గం కలికిరి మండలం మహల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకొని వారి స్నేహితులను అడిగి వారి యోగక్షేమాలు అడుగుతూ వాళ్ల స్నేహితులు ఇద్దరు అకాల మరణం చెందిన వార్త తెలుసుకుని బాధతో స్నేహితులంతా కలిసి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ఆలోచనతో ముందడుగు వేసి అద్దవారిపల్లెకు చెందిన స్నేహితుడు మద్దెల రెడ్డెప్ప కుటుంబానికి, ఎర్రదొడ్డిపల్లెకి చెందిన రామాంజులు కుటుంబానికి వారి పిల్లల చదువు కొరకు ఆర్థికంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.14వేలు చొప్పున రూ.28వేలు సహాయం చేయడం జరిగింది. ఇదే కాకుండా పిల్లల భవిష్యత్తు కొరకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మా స్నేహితులంతా కలిసి ఆకుటుంబాలకు ఖచ్చితంగా అండగా నిలుస్తుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో 1996-97 సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఎం. సుధాకర్‌రెడ్డి, సురేష్‌బాబు, రాంప్రసాద్, కొత్తపల్లె సురేష్, రెడ్డిశంకర్, శ్రీధర్, జయరాం, ఆనంద్, జనార్ధన, రామకష్ణ, శంకర తదితరులు పాల్గొన్నారు.

## నేత్రధానం చేద్దాం చిరంజీవిగా ఉందాం

పీలేరు,సెప్టెంబరు 03 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి ప్రభుత్వ పీహెచ్‌సీ నందు డాక్టర్ శ్రీవిద్య అధ్యక్షతన 39వ జాతీయ నేత్రధాన పక్షోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ఆశ డే సందర్భంగా నేత్రధాన అవగాహన సదస్సు డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ జులేఖ బేగం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని అన్నారు పెద్దలు అనగా శరీరంలోని అన్ని అవయవాలలో కెల్లా కళ్లు చాలా ముఖ్యమైనవి. ఇప్పటికే నేత్రదానం యొక్క ప్రాముఖ్యత పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన ప్రజల్లో కల్పించి అమరులైన వారి నుంచి నేత్రాలు సేకరించి ఆంధుల జీవితాల్లో వెలుగు నింపడంలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఆదిశలో భాగంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబరు 08వ తేదీ వరకు ప్రజల్లో నేత్ర దానంపై అవగాహన కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రభుత్వ పరంగా సేవ సంస్థలు విరివిగా కషిచేస్తున్నాయి. కంటి చూపు లోపాలకు కారణం పుట్టుకతోనే వచ్చే దష్టి సమస్యలు, ప్రమాదాలు, దష్టిలోపాలు, పౌష్టికాహార లోపాలు కారణంగా అనేక మందికంటిచూపు కోల్పోవుచున్నారు. అలాంటి వారి కళ్లలో గుడ్డును అమర్చగలిగితే కంటి చూపు వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం మరణించిన వారి కంటిలోని కార్నియాలను సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. నేత్రదానం పై ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయి. ఇందుకోసం ప్రజల కొరకు నేత్రధాన అవగాహన శిబిరాలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను నేత్రదానం వైపుకు ప్రోత్సహించడం జరుగుతున్నది. నేత్రాలను దానం చేద్దాం అంధత్వంతో బాదపడుచున్న వారికి చూపును ప్రసాదిద్దాం నేత్రధానం, పవిత్రమైన బాధ్యతగా స్వీకరించాలి, అనంతరం వైద్యులు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్‌రఫీ, ,ఇంద్రాణి, సుధాకర్, భానుబీ, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 03,ప్రభాతవార్త:



వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు అప్రమత్తంగా ఉండాలని కోనంపేట దేవళంపల్లె డాక్టర్ సిద్దయ్య,న జీయాబేగంలు పేర్కొన్నారు. ఆశాడే, నీత్ అభియోగ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆశావర్కర్లు, వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాల్లో మురికినీరు నిల్వనీయకుండా చర్యలు చేపట్టాలని డాక్టర్లు సిబ్బందికి సూచించారు. సంపూర్ణ ఆరోగ్య అభియాన్కింద గర్భవతులను 12 వారాలు లోపే పేర్లను ఆన్లైన్ రిజ్టర్ చేయాలని,టీబి వ్యాది గ్రస్తులను 100 శాతం సర్వే చేయాలని,టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారిని కమ్యూటిని ఆసుపత్రికి, లేదా పాధమిక ఆరోగ్య కేంద్రానికి పరీక్షలకు పంపించాలని సూచించారు.టీబీ వ్యాధిని ప్రభుత్వ ఆసుపత్రిలలోనే చికిత్సలు నిర్వహజంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ స్పెష లాఫీసర్ వెంకటరామిరెడ్డి, సిహెచ్ ఓలు రవీంద్ర, ఎంపిహెచ్ దేవదానం, శివకుమార్ చంద్రశేఖర్ సూపర్వైజర్లు సురేంద్ర రెడ్డి, మణి, సరళ, టిబి సూపర్వైజర్ హరి ఎంఎల్‌హెచ్పిలు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి

కొండాపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త ః

కొండాపురం మండలంలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సీఐ మహమ్మద్ రఫి, ఎస్సై విద్యాసాగర్‌లు తెలిపారు. కొండాపురం పోలీసుస్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల మత పెద్దలతో మంగళవారం వారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాల్లో పండుగలు అందరు కలిసిమెలిసి జరుపుకోవాలని తెలిపారు. ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని వారు సూచించారు.

## సోలార్ టెక్నీషియన్‌కు ఉచిత శిక్షణ

తొండూరు, సెప్టెంబరు 3, ప్రభాతవార్త ః

ప్రధానమంత్రి హౌస్ సోలార్ టెక్నీషియన్‌కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తొండూరు ఐటీఐ ప్రిన్సిపల్ వై.వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి సూర్య మస్ట్ బిజిలి యోజన ప్రోగ్రాం కింద సోలార్ రూఫ్‌టాప్ టెక్నీషియన్‌కు ఏడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐటీఐ ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్‌లో ఉత్తీర్ణులైన వారు అర్హులని ఆయన చెప్పారు. ఇతర వివరాలకు తొండూరు ప్రభుత్వ ఐటీఐలో సంప్రదించాలని కోరారు.

## ఎస్‌ఆర్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెనీ కీలింక్ బిజినెస్ కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న సివిల్, మెకానికల్ బ్రాంచుల వారికి డిజైన్ ఇంజినీరు ఉద్యోగాల కోసం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో సతీష్, నర్మద, సుమంత్‌రెడ్డి, చంద్రిక, శివాంజనేయులు, సుచిత్ర, లహరి, శ్రావన్ కుమార్‌రెడ్డిలు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా. పాండురంగన్‌రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.3 నుంచి రూ.4లక్షలు వేతనం ఇవ్వడం జరుగుతుందని టీపీవో సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్‌ఓడీలు అభినందించారు.

## నేత్రదానంపై అవగాహన కల్పిద్దాం

కలికిరి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



మండలంలోని మెడికుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.కావ్యగంధ అధ్యక్షతన ఘనంగా 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ఆశాడే సందర్భంగా నేత్రదాన అవగాహన సదస్సు డా.కావ్యగంధ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంర్వేంద్రియానం నయనం ప్రధానమన్నారు. పెద్దలు అనగా శంరీరంలోని అన్ని అవయవాలలో కెల్లా కళ్ల చాలా ముఖ్యమైనవని ఇప్పటికే నేత్ర దానం యొక్క ప్రాముఖ్యతపై కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన ప్రజల్లో కల్పించి అమరులైన వారి నుంచి నేత్రాలు సేకరించి అంధుల జీవితాల్లో వెలుగటు నింపడంలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ దిశలో ప్రతి ఏడాది ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబరు 8 వరకు ప్రజల్లో నేత్ర దానంపై అవగాహన కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభఉత్వ రంగ సేవా సంస్థలు విరవిగా కృషి చేస్తున్నాయి. నేత్రదానంపై ప్రజల్లో అనేక అపోహలున్నాయి. ముఖ్యంగా ఆరోగ్యంగా ఉన్న వారు నేత్రదానం చేయాలని తెలిపారు. నేత్రదానం చేయడానికి వయసుతో నిమిత్తం లేకుండా చేయొచ్చన్నారు. నేత్రదానం చేస్తున్నట్లు ముందుగా ప్రకటించినా లేక మరణం అనంతరం కుటుంబ సభ్యులు అంగీకారంతో నేత్రదానం చేయచ్చు. బీపీ, షుగర్, ఆస్తమా వంటి వ్యాదులతో ఉన్న వారు కూడా నేత్రదానం చేయొచ్చు. స్వచ్ఛంద సేవా సంస్థలు, ఐ బ్యాంక్‌లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని మనిషి మరణించిన 6 నుంచి 8 గంటల లోపు నేత్రాలను స్వీకరిస్తారు. మన దేశంలో 12 లక్షల మంది అంధులున్నారు. ప్రతి ఏటా 50 వేల మంది చూపు లేక వారి సంఖ్య పెరుగుతోంది. నేత్ర దానం చేద్దాం.. అంధత్వంతో బాధపడుతున్న వారికి చూపును ప్రసాదిద్దాం. నేత్ర దానం పవిత్రమైన బాధ్యతగా స్వీకరించాలి. అనంతరం వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రతిష్ట హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ, టీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు హేమలత, సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి ఐదుగురు అరెస్టు

రామసముద్రం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :

మండలంలోని చొక్కాండ్లపల్లె పంచాయితీ బిక్కంవారిపల్లెలో పేకాట ఆడుతున్న స్థావరంపై దాడిచేసి ఐదుమంది పేకాట రాయుళ్ళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. బిక్కంవారిపల్లె సమీపంలోని చింతతోపులో పేకాట ఆడుతున్నారన్న సమచారం మేరకు సిబ్బందితో వెళ్ళి నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి నుంచి రూ.12480లు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారనిపై కఠినచర్యలు తప్పవన్నారు.

## తంబళ్లపల్లె సమస్యలపై దృష్టి సారించండి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని సమస్యలపై కార్యదర్శులతో పాటు సచివాలయ సిబ్బంది దృష్టి సారించి పరిష్కారానికి సహకరించాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. మంగళవారం ఆయన అధికారులతో జరిపిన సమీక్షలో సచివాయాల పరిధిలోని పంచాయతీలలో గల మారుమూల గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు, తాగునీటి క్లోరినేషన్, వీధిలైట్లు, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, స్థానిక వైద్య సిబ్బంది సహకారంతో దోమల నివారణ చర్యలు మౌలిక సదుపాయాలు కల్పనపై కార్యదర్శులు సర్పంచుల సహకారంతో పరిష్కరించాలన్నారు. సచివాలయం సిబ్బంది సైతం స్థానిక గల సమస్యలపై తమ వంతు సహకారం అందివ్వాలని సూచించారు. ఈ సమీక్షలో ఈఓఆర్డీ దిలీప్‌కుమార్ నాయక్, ఏవో ఆనంద్‌కుమార్, మండలంలోని కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిలో పండ్లతోటల పెంపకానికి శ్రీకారం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో గత 3 రోజులుగా ఉపాధి హామీ పనులలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభల ద్వారా ప్రకటించిన పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం చుట్టినట్లు ఏపీవో అంజనప్ప తెలిపారు. ఇప్పటికే మండలంలోని గుండ్లపల్లి, తంబళ్లపల్లె, పరసతోపు, రేణుమాకుల పల్లెతో పాటు పలుచోట్ల ఈసీ రామన్న సూచనలతో టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, వెంకటరమణ, నాగార్జునలు స్థానిక క్షేత్ర సహాయకుల సహకారంతో రైతుల పొలాల్లో మామిడి, అల్లనేరేడు పండ్ల రకాల పండ్ల మొక్కల నాటడం జరిగింది. దీంతో పాటు మండలంలోని పలు రహదారులకు ఇరువైపులలా మొక్కలు పెంపకానికి స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మండలంలో విస్తారంగా వర్షాలు కురవడంతో పాటు ఉపాధి హామీ అనుసంధానం చేయడంతో స్థానిక రైతులు సైతం పండ్ల మొక్కల పెంపకంపై ఆసక్తి కనబరుస్తున్నట్లు ఏపీవో అంజనప్ప విలేకరులకు తెలిపారు.

## మండల మీట్‌ను అడ్డుకుంటాం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:

ఈనెల 5న జరిగే తంబళ్లపల్లె మండల సర్వసభ్య సమావేశాన్ని తంబళ్లపల్లె ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు జరగకుండా అడ్డుకుంటామని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, నాయకులు మాట్లాడుతూ మండలంలోని వైకాపా పాలనలో మండలంలో అభివృద్ధి జరిగింది శూన్యమని ప్రజలు ఓట్లు వేయకుండా ప్రజాస్వామ్యానికి పాతర వేసి అప్పటి పోలీసులు, అధికారుల సహకారంతో దౌర్జన్యం, బెదిరింపులతో గెలిచిన 11 మంది వైకాపా ఎంపీటీసీలు పెద్దిరెడ్డి కుటుంబానికి ఊడిగం చేయడం తప్ప ప్రజాసేవ ఎక్కడ చేయలేదని మండల గ్రాంట్ నిధులు సైతం దుర్వినియోగం చేసి అడ్డగోలుగా దోచుకున్నారు తప్ప చేసిందేమీ లేదన్నారు. అందుకే ఓట్లతో గెలవని ఉత్సవ విగ్రహాలుగా నిలిచిన ఎంపీటీసీలు వెంటనే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో ప్రజలకు క్షమాపణ చెప్పి తిరిగి ఎన్నికల్లో గెలిచి మండల మీట్‌కు రావాలని కాదని వస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.

## రక్షణ కోసం పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :



తల్లిదండ్రుల నుంచి రక్షణ కల్పించాలని ఓ ప్రేమజంట పోలీసులను ఆశ్రయించారు. మంగళవారం మదనపల్లె తాలూకా పోలీస్‌స్టేషన్ వద్ద పెద్దమండ్యం మండలానికి చెందిన శివరామప్పనాయుడు కుమార్తె ధనలక్ష్మి మాట్లాడుతూ మా లేపాడు పంచాయితీకిచెందిన ప్రకాష్ రెండేళ్లుగా ప్రమేఇంచుకొంటున్నామన్నారు. ఇద్దరూ ఇష్టపడి పెళ్ళి చేసుకొన్నామన్నారు. తమకు పోలీసులు భద్రత కల్పించాలని వారు కోరారు.

# విజయవాడ వరదపై జగన్ శవరాజకీయాలు సిగ్గుచేటు

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
విజయవాడ వరదపై వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని బిజేపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక బీజేపి పార్ల మెంట్ అధ్యక్షుడు సాయి లోకేష్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో భారీ వ ర్షాలతో వేలాది మంది ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే 5నిమిషాలు పర్యటించి అవాకులు చవాకులు పేలడం ఒక మాజి ముఖ్యమంత్రిగా జగన్‌కు తగదన్నారు. 70ఏళ్ల వయసు దాటిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు విజయవాడలో వరద ఉధృతి తెలిసిన వెంటనే స్వ యంగా అధికారులతో కలిసి బోట్లలో ప్రజలను పరామర్శించి కూట మి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. వరద విపత్తు గురించి ప్రధాని మోడి, హోమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకుపోయి 24గంటల్లో వంద స్పీడ్ బోట్లు, ఎన్డీఆర్ఎఫ్ దళాలను రప్పించి రోజుకు లక్ష మందికి పైబడి బాధితులకు భోజన సౌకర్యం కూడ ఏర్పాటు చేయడం జగన్‌క కనబడలేదా అని ప్రశ్నించారు. కూ టమి నేతలంతా ఎప్పటికప్పుడు ప్రజలకోసం పనిచేస్తుంటే 5నిమి షాలు పర్యటించి రాజకీయ విభేధం జగన్ దివాలా కోరు రాజకీయా లకు నిదర్శణం అన్నారు. జగన్‌కు బాధితుల పట్ల అంత ప్రేముంటే వెంటనే ఎందుకు స్పందించలేదని తక్షణం వారిని ఎందుకు ఆదుకో లేదని ప్రశ్నించారు. జగన్ సొంత జిల్లాలో అన్నమయ్యప్రాజెక్ట్ కొట్టు కుపోయి 40మంది మరణిస్తే వారి ఖర్మకాండలు ముగిషాక పర్య టించిన గొప్ప సీఎం జగన్‌అని ఎద్దేవా చేశారు. ఇకనైనా ప్రతిపక్షంలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలి తప్ప ఇలాంటి నీచ రాజకీయాలు మా నుకోవాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో వరదల పట్ల కూటమి ప్రభుత్వం తక్షణం స్పందించిందని ఇది రాష్ట్ర ప్రజలందరికి




తెలుసు అని స్పష్టం చేశారు. ప్రధాని మోడి, అమిత్ షా వెంటనే స్పందించడం వల్లే సహాయక చర్యలు వేగంగా జరిగాయని గుర్తుచే శారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసీఫ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం



**రామాపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**
మండలంలోని నీలకంఠరావుపేటకు చెందిన తెలుగుదేశం యువ నాయకుడు ఆసీఫ్ అనారోగ్యంతో మృ తి చెందడంతో ఆయన మృతదేహానికి మంగళవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మం డిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపాలో ఆసీఫ్ చురుగ్గా పనిచేసేవాడని మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాన్ని ప్రభుత్వం పార్టీ తనవంతుగా పూర్తి సహాయ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మహబూబ్‌బాషా, మాజీ మార్కెట్ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, చంద్రమౌళి, నియాజ్, హయాబ్‌ఖాన్, పెంచల్‌రెడ్డి, కృష్ణయ్య బాషావలీ, నజీర్, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ పై అవగాహన సదస్సు




**నందలూరు,సెప్టెంబర్ 03,ప్రభాతవార్త:**
నందలూరు మండలంలోని సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కోర్టు ఆవరణలో జిల్లా లీగల్ సర్వీసెస్ అ థారిటీ సెక్రటరీ కడప బాబా ఫక్రుద్దీన్ జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి కోర్టు పరిధిలో గల పోలీస్ అధికారులతో, న్యాయవాదులు, రెవెన్యూ, ఎంపిడిఓ, బ్యాంకు అధికారులతో మీటింగ్ నిర్వహించారు. సెప్టెంబర్,14,2024న జరిగే జాతీయ లోక్ అదాలత్ సంబంధించి సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించాలని, అలాగే జాతీయ లోక్ అదాలత్ సంబంధించి ప్రతిరోజు ప్రీ లోక్ అదాలత్ సెట్టింగ్స్ నిర్వహించబడును తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ సభ్యులు, ఎమ్మార్వో అమర్నాథ్, ఎంపీడీవో సౌభాగ్యం, బ్యాంక్ అధికారులు, కోర్టు కాని స్టేబుళ్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు




**రామాపురం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలలో గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులపైన లైంగిక వేధింపుల కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా, క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నా రు. మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్నా ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు, ప్రజా ప్రతినిధు లకు తెలియజేయాలన్నారు. లక్కిరెడ్డిపల్లె బాలయోగి గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిపై సో మవారం లైంగిక వేధింపులకు గురైంది. ఇందుకు గాను ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయడంతో పాటు ఆమె ఉద్యోగం నుంచి తొలగించడం జరిగిందన్నారు. ఆమె భర్తపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలన్నారు. నీలకంఠరావుపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేదని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు బాలిశెట్టి చంద్రమౌళి, కృష్ణయ్య, చిట్టి రెడ్డయ్య, ధనుంజయ, సుధాకర్, అంజనరెడ్డి, బాలకృష్ణ, వాసు, వెంకటరాంరెడ్డి, హజాం, ఎస్.మ హబూబ్బఆషా, నజీర్ అహ్మద్, బాషావలీ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు వితరణ

**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:**



వినాయక చవతి సందర్భంగా మంగళవా రం స్థానిక జడ్పీ ఉన్న పాఠశాల మట్టి వినా యకుని ఆ పాఠశాలలో సంఘి శాస్త్రం ఉపా ధ్యాయురాలు సుబ్బలక్ష్మీదేవి 20 విగ్రహా లను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ ఎం వెంకటేశ్వరులు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన వినాయకచవితి సందర్భంగా పల్లె ల్లోను ప్రతి ఇంటిలోను వినాయకుని విగ్రహం పెట్టాలనుకొనే వారు మట్టి విగ్రహాలను మాత్రమే ఉపయో గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సుజాత, గౌషియా, నారాయణ నాయక్. జయంతి, ఉమాబాయి, రామహన్, ఓబయ్య, ఆంజనేయులు నాయక్, లక్ష్మి ప్రసన్న, సుబ్బారెడ్డి మనోహర్ తది తరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు రక్షణ కల్పించాలి

**లక్కిరెడ్డిపల్లె,సెప్టెంబర్ 03,ప్రభాతవార్త:**



లక్కిరెడ్డిపల్లె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి వి ద్యార్థిని పై లైంగిక వేధించిన ప్రిన్సిపాల్ భ ర్త మరియు ప్రిన్సిపాల్‌ను కఠినంగా శిక్షిం చాలన్నారు. మంగళవారం బాలిక తల్లిదం డ్రులను పరామర్శించారు అనంతరం మా ట్లాడుతూ పసిబిడ్డల నుండి పండు ముసలి వరకు లైంగిక వేధింపులు దాడులు జరుగు తూనే ఉన్నాయి మహిళలకు చట్టాలు ఎన్ని ఉన్నా ఉన్నవారికి చట్టాలుగా మారుతున్నా యి ముక్కుపచలారని పసిపిల్లల పై లైంగిక డాది చేసి ప్రిన్సిపాల్ భర్తను కఠినంగా శిక్షించి ఇందుకు కా రకురాలైన ప్రిన్సిపాల్ ను పూర్తిస్థాయిలో విధుల నుండి తొలగించాలని అలాగే అంబేద్కర్ గురుకుల పాం శాల చెట్టూ ప్రహరీ గోడ నిర్మించి ప్రతి బాలికల హాస్టల్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకురాలు సుబ్బమ్మ కుమారి పాల్గొన్నారు.

## కేంద్రం రాష్ట్రాన్ని ఆదుకోవాలి

**వేంపల్లె, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :**
విజయవాడ విపత్తును కేంద్రం జాతీయ విపత్తుగా పరిగణించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విజయవాడ విపత్తును ఎదుర్కొనేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సుమారు 19మంది మృతిచెందడం, ఇద్దరు గల్లంతు కావడం బాధాకరం అన్నారు. ఇప్పటికి 2.5లక్షల మంది వరద ముంపు ప్రాంతాల్లోనే ఉన్నారన్నారు. సహాయ కార్యక్రమాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఎమ్మెల్యే వరదను విమర్శించే స్థాయి బంగారురెడ్డికు లేదు

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డిపై విమర్శలు సత్య దూరమైన ఆరోపణలు చేసే అర్హత మున్సిపల్ వైస్‌చై ర్మెన్ పాతకోట బంగారు రెడ్డికి లేదని టి డిపి నాయకులు పగిడాల దస్తగిరి అన్నారు. మంగళవారం తన కాఆర్యలయంలో ఆయ న విలేకరులతో మాట్లాడుతూ గడిచిన కొన్ని రోజులుగా ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఎమ్మెల్యే నంద్యాల వర దరాజుల రెడ్డిపై అవాకులు చవాకులు పేలుస్తున్నారని విమర్శించారు. గుడ్డొచ్చి కోడిని వెక్కిరించిదన్న చం దాన బంగారురెడ్డి విమర్శలు ఉన్నాయని అన్నారు. కామనూరు కుందూ నదిలో ఇసుక తరలింపు తనకు గాని తన కుటుంబ సభ్యులకు గాని సంబంధం లేదని పత్రికాముఖంగా ఎమ్మెల్యే వరద స్పష్టం చేసిన పదే పదే ఆరోపించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పట్టణంలోని అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని అదికారులను ఆదేశించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. అం తేకాకుండా పట్టణంలోని అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అసాంఘీక కార్యక్రమాలను విచ్చలవిడిగా కొనసాగించాలని ఆయన ఆరోపించారు. అలాగే ఇసుక రవాణా చేశారా లేదా అని ప్రశ్నించారు. ప్రొ ద్దుటూరు వైసిపి నాయకుల కనుసన్నల్లో ఇప్పటికి క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ ప్రోత్సహించేవారు ఉన్నా రని, వైస్‌చైర్మెన్ అవినీతి అక్రమాల వలన ఆయన బావ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. వైసిపి ప్రభుత్వం హయాంలో అన్యాయాలు, అక్రమాలు, హత్యలు, అసాంఘీక కార్యక్రమాలు జరగలేదని వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి కాణిపాక గణపతి సాక్షిగా ప్ర మాణం చేయగలరా అని సవాల్ విసిరారు. కొన్ని వేల మంది సభ్యులు గల జార్జ్ రిక్రియేషన్ క్లబ్‌పై వైస్ చైర్మెన్ చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఈ సమావేశంలో తుపాకుల నాగరాజు పాల్గొన్నారు.

## శ్రీ తొగటవీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో విధ్యార్థికి ఆర్థిక సహాయం

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరులోని అభ్యాస్ జూనియర్ కళా శాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చ దువుతున్న కుండా శ్రీహర్శకు చదువుకునేందుకు శ్రీ తొగట వీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యం లో ఫీజు పూర్తిగా రూ.20వేల రూపాయలను ఆ ర్థిక సహాయం మంగళవారం అందించింది. ఈ సంధర్భంగా తొగట వీర క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు సూర్యనారాయణ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లగా విధ్యార్ధులను ప్రోత్సహించే దిశగా సంఘం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అందులో భాగంగా శ్రీ హర్శ తన ఇంటర్మిడియట్ చదువును పూర్తి చేసేందుకు పూర్తి ఫీజు 20వేల రూపాయలను సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి దేవి తొగటవీర క్షత్రియ సేవాసంఘం కార్యదర్శి చౌడం వెంకటరమణ, కోశాధికారి గంజికుంట ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఉమ్మడిశెట్టి చౌదయ్య, సభ్యులు బొ లిశెట్టి రామయ్య, సానా మునెయ్యలు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలతో సమావేశం

**ముద్దనూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



ముద్దనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆశా కార్యకర్తల స మావేశం జరిగింది. ఈ సమావేశం నందు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గర్భిణీలకు సకాలంలో షుగర్ టెస్ట్(జీఓటీటీ) పరీక్ష లు 28వారాల లోపల అనగా 7వ నెలలో చేయించి నమోదు చేసుకోవాలని కోరారు. గర్భిణీలకు మరియు బాలింతలకు పోష కాలు కల్గిన ఆహారం తీసుకోవాలని ఆరోగ్య విద్య ద్వారా తెలియజేయాలని కోరారు. ఆశా కార్యకర్తలు. ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు కలిసికట్టుగా పని చేసి టార్గెట్స్ పూర్తి చేయాలని కోరారు. ఈ ఆశా యాప్ నందు హెచ్‌బియన్‌సి, హెచ్‌బివైసి, ఐరన్ ఫోలిక్, అప్డేట్ చేయాలని అన్నారు. ఆశాలు, సీహెచ్ఓలు, ఏఎన్ఎంలు ఫీవర్ సర్వే చేయాలని, ఫ్రై డే డ్రై డే బాగా చేయాలని అన్నారు. దోమ లార్వాను లేకుండా చేయండి, దోమ పుట్టకుండా చూడండి అని అన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివా సరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ మరియు ఆశా నోడల్ అధికారి శోభాకుమారి, ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు, హె ల్త్ అసిస్టెంట్ ఓబులేసు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఒంటిమిట్ట చెరువుకు నీరు

**రాజంపేట అర్బన్, సెప్టెంబర్, ప్రభాతవార్త:**



జగన్ సర్కార్ హయాంలో నిర్లక్ష్యంగా వదిలివేసిన ఒంటిమిట్ట శ్రీరామ ఎత్తిపోతల పధకం ద్వారా ఎట్టకేలకు మంగళవారం చెరువుకు నీరు చేరింది. ఎత్తిపోతల పధకం ద్వారా నీరు అందడం లేదని రైతులు భూగ ర్భ జలాలు అడుగంటి ఇబ్బంది పడుతున్నా రని పంటలు ఎండిపోతున్నాయని రాష్ట్ర క ల్లుగీతా ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరె క్టర్ కొమర వెంకటనరసయ్య జగన్ రాజు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే జగన్‌మోహన్ రాజు స్పందించి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌తో మాట్లా డారు. సాంకేతికంగా పనులు మంజూరై నిధులు విడుదలయ్యే లోపు జగన్‌మోహన్ రాజు పర్యవేక్షణలో అధికారులు పనులు ప్రారంభించారు. వెంటనే ఒక్క మోటార్‌ను సిద్ధం చేశారు. దీంతో చెరువుకు సోమశీల వెనుకజలాలు చేరాయి. మంగళవారం ఒంటిమిట్ట చెరువు తూము వద్ద జగన్‌మోహన్ రాజు గంగమ్మ త ల్లికి పూజలు చేశారు. ఎత్తిపోతల పధకం పనులు పునరుద్ధరించేందుకు తనకు అవకాశం దక్కడం అదృ ష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కొమర వెంకటనరసయ్య, సుబ్రమ ణ్యం నాయుడు, శివారెడ్డి, మోదుగుల నరసింహులు, చౌడయ్య, శరత్‌రెడ్డి, ఈశ్వరయ్య, మౌలాలి, బాల మునయ్య, రోషయ్య, అయ్యవారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం...

### రోజులు గడుస్తున్న పట్టించుకోని అధికార యంత్రాంగం

**ఖాజీపేట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఖాజీపేట-రావులపల్లె ప్రధాన రహదారిలో ఆర్యవైశ్య స్మశానం ఎదురుగా సిమెంట్ రోడ్డుకు మూడు అడుగుల లోతు రంధ్రం పడి ప్రమా దకరంగా మారింది. దీంతో ఆ దారి గుండా ప్రయా ణించే వారికి ప్రమాదం పొంచి ఉంది. సిమెంట్ రోడ్డుపై మూడు అడుగుల మేర రోడ్డు కుంగి గొయ్యి ఏర్పడటంతో రహదారి వెంబడి ప్రయాణించే వాహణ దారులు, పాదాచారులు గొయ్యిలో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఈ రహదారి వెంబడి పిచ్చపాటిపల్లి, రావులపల్లె, కుమ్మరావులపల్లె, చిం తల పత్తూరు గ్రామాల ప్రజలతో పాటు పుష్పగిరి దేవస్థానానికి ప్రజలు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అంతేకాకుండా కడప-కర్నూల్ జాతీయ రహదారికి దగ్గర మార్గం కావడంతో మోటార్ బైకులు, ఆటోలు, కార్లు నిత్యం వందలాదిగా రాకపోకలు సాగిస్తూ ఉంటాయి. గొయ్యి ఏర్పడ్డ విషయం అధికారుల దృష్టికి దాదాపు పది రోజుల క్రితమే వెళ్లిన ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారులపై ప్రజ లు పలు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఎటువంటి ప్రమాదం సంభవించక ముందే గొయ్యిని పూడ్చవలసిందిగా సమీప గ్రామస్థులు కోరుతున్నారు.

## పంట నమోదు రైతుకు ధీమా

**ముద్దనూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



మండలంలోని ఓబుళాపురం గ్రామంలో పంట నమోదు జరిగే కార్యక్రమాన్ని మంగళ వారం నాడు ఆకస్మికంగా పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెం కట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి పంటనూ నమోదు చేసుకోవాలని కో రారు. అలాగే ప్రతి రైతు బాధ్యతగా పంట నమోదు చేయించుకోవాలని కోరారు. గ్రామంలో ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు చేసుకొని ప్రభుత్వం ద్వారా అమలుచేసే ప్రతి పధకాన్ని లబ్ది పొందాలని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో 2033 మంది రైతుల పొలాల్లో 6033 ఎకరాల్లో ఉద్యాన మరియు వ్యవసాయ పంటలను సిబ్బంది పంట నమోదు చేశారని తెలిపారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసి చేయించుకోవాలని కోరారు. అలాగే ఈకేవైసి కాకపోతే ఏ పధకం వర్తించదని తెలిపారు. ఈ నెల 15వరకు పంట నమోదు చేయించుకొనుటకు అవకాశం ఉందని తెలిపారు. పంట నమోదు రైతుకు ధీమా లాంటిది అని, పంట నమోదు ద్వారా రైతు అన్ని విధాల ప్రయోజనాలు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.యస్.కె సిబ్బంది యమ్.జ్యోతి, గ్రామ విఆర్ఓ శ్రావ ణి అలాగే గ్రామ అభ్యుదయ రైతులు సంగిరెడ్డి, మహేశ్వర రెడ్డి, రామాంజిరెడ్డి అలాగే యువరైతు సం ధిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వరద ముంపు వాసులకు ఆహార పొట్లాలు పంపిణీ

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఖురేషి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా పర్యటించి వరద ముంపు వా సులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. వరద బాధితుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సీ ఎం చంద్రబాబునాయుడు గత 3 రోజుల నుంచి విజయవాడ ముంపు ప్రభావిత ప్రాంతాలలో విస్తృతంగా పర్యటిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో ముందుకు వచ్చివరద బాధితులకు సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రంలో టీడీపీ నాయకులు బాబ్జీ, కల్యాణ్, ఖురేషి సంఘం సభ్యులు సౌకత్, ఖాదర్, యువత ఆరీఫ్, సొహైల్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు మరువలేనివి..

**కడప కార్పొరేషన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:**



అపరభగీరథుడు, రైతు బాంధవుడు, ఆరో గ్యశ్రీ ప్రదాత, బడుగు, బలహీన వర్గాలకు ది వంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మేలు చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సీపీ కువైట్ కన్వీనర్ ఆధ్వర్యంలో 15వ వర్ధంతి సందర్భంగా కువైట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహా నాయకులు దివంగత వైఎస్ఆర్ లేని లోటు రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తెలుగు వారి గుండెల్లో శాశ్వతంగా ఉంటారని కీర్తించారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కోకన్వీనర్ గోవిందు నాగరాజు, గల్ఫ్ సలహాదారులు నాయని మహేశ్వర్‌రెడ్డి, కువైట్ కోకన్వీనర్ రమణ యాదవ్, మైనార్టీ నాయకులు షేక్ రహమ్మతుల్లా, అప్సర్ అలీ, కమిటీ సభ్యులు పోలి గంగిరెడ్డి, మహబూబ్ బాషా, హనుమంత్‌రెడ్డి, బొం ద కుమారస్వామి, ఈదా రాజు, బందేలా రమేష్, బాషా, రిజ్వాన్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజోపయోగ సమస్యలపై ఎంపీజే ఉద్యమం

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**



వైద్య మరియు ఆరోగ్య సమస్యలపై ఎం పీజే సెప్టెంబర్ 1 నుంచి 15వ తేది వరకు ఉ ద్యమాన్ని నిర్వహిస్తోందని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్(ఎంపీజే) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సలీం తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీజే కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరంగా ప్రజలకు క ల్పించే ఆరోగ్య శ్రీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్లను రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి అం దేలా కృషి చేస్తోందని, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు గ్రామీణ, ఏరి యా, జిల్లా హాస్పిటల్స్‌లో రోగులకు అవసరమైన సౌకర్యాల గురించి దర్యాప్తు చేసి అవసరమైన మరియు మెరుగైన సేవలను అందించాలని ప్రజల జీవితాలను, ఆరోగ్యాన్ని సర్వనాశనం చేసే మధ్యపాన నిషేధం అమలు చేసేలా ప్రజలతో మమేకమై ప్రభుత్వంపై పోరాటం చేస్తుందని వివరించారు. మున్సిపల్, కార్పొ రేషన్లలో పరిశుభ్రతను పాటించేలా మరియు మౌళిక సదుపాయాలను కల్పించాలని రాష్ట్రంలోని మెడికల్ షాపులలో నిషేధిత, ఎక్స్‌పైర్ అయిన మందుల విక్రయాలను జరిపే వారిపై చర్యలు తీసుకునేలా సంబం ధిత డ్రగ్స్ ఇన్స్‌స్పెక్టర్లపై ఒత్తిడి తెస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న హో టల్స్, స్వీట్, బేకరి షాప్‌లపై కాలం చెల్లిన తినుబండారాలు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని పరిశీలించి చర్యలు తీసుకునేలా ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్‌లపై ఒత్తిడి తెస్లుందన్నారు. రైతు ఆత్మహత్యలకు కారణం అవుతున్న నకిలీ విత్తనాలు, మందులు అమ్మేవారి పట్ల కఠిన చర్యలు తీసుకునేలా వ్యవసాయ అధికారులపై ఒత్తిడి తీసు కొని వస్తుందని వివరించారు. పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్లలో ప్రజలకు మౌళిక, మెరుగైన సదు పాయలు కల్పించాలని స్థానిక ప్రజల సహకారంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెల్లి సమ స్యలను పరిష్కరించేందుకు ఎంపీజే కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అవసరాన్ని బట్టి వినతిపత్రాలు, ధర్నా తదితర కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, కార్యదర్శి మహ్మద్ రఫి, సభ్యులు అల్లాబకాష్ తది తరులు పాల్గొన్నారు.

## జార్జి కారొనేషన్ క్లబ్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదు

### జార్జి కారొనేషన్ క్లబ్ సభ్యులు

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలో నిర్వహింపబడుతున్న 115సంవత్సరాల చరిత్ర గల జార్స్ కారొనేషన్ క్లబ్‌పై అసత్య ఆరోపణలు చేయడం మున్సిపల్ వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డికి తగదని క్లబ్ సభ్యులు అన్నారు. మంగళవారం జార్జి కారొనేషన్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ జార్జ్ కారొనేషన్ క్లబ్‌లో అధిక అమౌంట్‌తో జూదం నిర్వహిస్తున్నారని ఇందులో స్థానిక ఎ మ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి కమీషన్లు ముట్టచెబుతున్నారన్న సత్య దూరమైన ఆరోపణలను వా రు తీవ్రంగా ఖండించారు. జార్స్ కారొనేషన్ క్లబ్‌లో 11వందల మంది సభ్యులు ఉన్నారని అందులో మ ర్యాదస్థులు, విశ్రాంత ఉద్యోగులు మెంబర్లుగా ఉన్నరని గుర్తించలేకపోయారని, క్లబ్బుకు రాజకీయాలకు ఎటువంటి సంబంధం లేదని, అన్ని రకాల వ్యవస్థలకు చెందిన వ్యక్తులు ఇక్కడ సభ్యులుగా ఉన్నారని, అలాంటి క్లబ్బుపై ఆరోపణలు చేయడం వారి మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మ నసులో ఏతో దురుద్దేశాన్ని పెట్టుకొని క్లబ్బుపై వైస్‌చైర్మెన్ బురద జల్లుతున్నారని, ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలని హితవు పలికారు. ఇప్పటికైనా నిజాలు తెలుసుకొని పత్రికా ముఖంగా బంగారు రెడ్డి చేసిన వ్యాఖ్యలను విరమించుకుంటే సంతోషిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ కార్యదర్శి గంగిరెడ్డి, సర్పంచ్ రాజేష్, నేలటూరు మాజీ సర్పంచ్ బొంతల వెంకటసుబ్బారెడ్డి, మా జీ కౌన్సిలర్ చింతకుంట జై లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

